నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం
10 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను



పార్లమెంటుకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి రాష్ట్రంలో 16మంది ఎంపీలు గెలిచారు. ఈసారి తెదేపా ఎన్డీఏలోని బిజెపి ప్రభుత్వం లో. చేరింది. దీంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన మంత్రివర్గంలో తొలివిడతలో గుంటూరు పార్లమెంట్ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ కు అవకాశం కల్పించారు. దీంతో ఆయన ఆదివారం రాత్రి కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, పెమ్మసానికి కేంద్రమంత్రి పదవి రావడంతో ఆయనకు అదృష్టం కలిసొచ్చిందనే చర్చ నడుస్తోంది..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

**పెమ్మసాని ప్రొఫైల్..**

గుంటూరు జిల్లాలోని బుర్రిపాలెం గ్రామంలో జన్మించిన చంద్రశేఖర్ పెమ్మసాని ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ చదివారు. జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ–సినాయ్ హాస్పిటల్‌లో ఐదేళ్లపాటు వైద్యుడిగా కూడా పనిచేశాడు. 48 ఏళ్ల పెమ్మసాని యు వరల్డ్ ను స్థాపించారు. దానికి సి ఈ ఓ కూడా ఆయనే. దీంతో పాటు టీడీపీ ఎన్నారై సెల్‌లో చంద్రశేఖర్ యాక్టివ్‌గా ఉన్నారు. పెమ్మసాని 2020లో యుఎస్‌లో యువ పారిశ్రామికవేత్తగా ఎర్నెస్ట్ & యంగ్ అవార్డును గెలుచుకున్నారు. తర్వాత పెమ్మసాని ఫౌండేషన్‌ని కూడా స్థాపించాడు. రెండుసార్లు ఎంపీగా గెలిచిన జయదేవ్ గల్లా స్థానంలో

**కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం**

- గుంటూరుకు తొలిసారి దక్కిన ఛాన్స్
- పెమ్మసానిని వరించిన అదృష్టం
- నేడు మంత్రివర్గ శాఖ కేటాయింపు




### రాజధాని ప్రాంతంలో
# సీఎస్ పర్యటన

## ఆగిన నిర్మాణ పనులపై ఆరా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాజధానిలో ఆగిపోయిన నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ పరిశీలించారు. ఉద్దండరాయునిపాలెంలో ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని, సీఆర్డీయే కార్యాలయాన్ని, ప్రజాప్రతినిధుల నివాసాలు, అఖిలభారత సర్వీసు అధికారుల క్వార్టర్స్, హైకోర్టు, నాలుగోతరగతి సిబ్బంది నివాసాలను పరిశీలించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసేలోపు రాజధానిలో పరిశుభ్రత పనులు పూర్తి చేస్తామన్నారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు 94 జేసీబీలతో 34 ప్రాంతాల్లో పనులు కొనసాగిస్తున్నామన్నారు. గత ఐదేళ్లుగా ఎలాంటి పనులు చేయని భవనాల నాణ్యతపై ఇంజినీరింగ్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఏపీ బెవరేజెస్, మైనింగ్, సీఐడీ కార్యాలయాలను జప్తు చేసి వాటిలో కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎస్ చెప్పారు. సీఎస్‌తో పాటు సీఆర్డీయే కమిషనర్ వివేక్ యాదవ్ తదితరులు రాజధాని ప్రాంతంలో పర్యటించారు.



ప్రధానమంత్రి ప్రమాణా స్వీకార మహోత్సవానికి హాజరైన పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు



మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న మోదీ

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

1. 2023లో వివిధ ప్రాజెక్టుల నిమిత్తం భారత్ కు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ఎన్ని బిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేసింది?
   1. 2.6 2. 3.7
   3. 1.7 4. 4.7

2. గగనతలం నుంచి భూమి పైనున్న లక్ష్యాలను ఛేదించగల రుద్రమ్-2 అనే క్షిపణిని భారత్ ఇటీవల విజయవంతంగా పరీక్షించింది. వైమానిక దళానికి చెందిన ఏ యుద్ధ విమానం నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించడం జరిగింది ?
   1. తేజస్
   2. మిగ్-27
   3. సుఖోయ్-30
   4. రాఫెల్

3. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?
   1. అగ్ని బాణ్ రాకెట్ ను చెన్నై ఐఐటీ కేంద్రంగా పనిచేసే అగ్ని కుల్ కాస్మోస్ అనే సంస్థ రూపొందించింది.
   2. 300 కిలోల పెలోడ్‌ను రాకెట్ 700 కిలోమీటర్ల కక్షలోకి తీసుకెళ్లగలదు.
   3. ప్రపంచంలోనే మొదటి సింగిల్ పీస్ 3డి ప్రింటెడ్ ఇంజన్ ను ఇందులో ఉపయోగించారు.
   4. పైవన్నీ సరైనవి

4. పొగాకు ఉత్పత్తి మరియు వినియోగంలో అగ్రస్థానంలో ఉన్న దేశం ఏది?
   1. చైనా
   2. జపాన్
   3. భారత్
   4. బంగ్లాదేశ్

5. సింగరేణి సంస్థ విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గును మండించడం వల్ల వెలువడుతున్న సల్ఫర్ డయాక్సైడ్ ను నియంత్రించేందుకు సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఎన్ని కోట్లతో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (FGD) ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నది?
   1. 800 కోట్లు 2. 700 కోట్లు
   3. 500 కోట్లు 4. 600 కోట్లు

6. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?
   1. ఒడిస్సా లోని నైనీ బొగ్గు గనిలో బొగ్గును ఉత్పత్తి చేయడానికి సింగరేణి సిద్ధమవుతున్నది.
   2. సెప్టెంబర్ 2024 నుంచి ఈ బొగ్గు గనిలోబొగ్గును ఉత్పత్తి చేయడం ప్రారంభిస్తుంది.
   3. ఏడాదికి పది మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుంది.
   4. ఈ బొగ్గు గనిలో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు అంచనా.
   1. 1,2 మాత్రమే
   2. 2,3 మాత్రమే
   3. 3,4 మాత్రమే
   4. పైవన్నీసరైనవి

7. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవంను ఏ తేదిన నిర్వహిస్తారు?
   1. మే 30 2. జూన్ 2
   3. మే 28 4. జూన్ 5

8. 2023-24 లో స్థిర ధరల వద్ద జిడిపి ఎన్ని లక్షల కోట్లుగా నమోదైనట్లు ఎన్ఎస్ఓ పేర్కొంది?
   1. 170.82 లక్షల కోట్లు
   2. 173.82 లక్షల కోట్లు
   3. 167. 78 లక్షల కోట్లు
   4. 169.45 లక్షల కోట్లు

9. ఇజ్రాయిల్ మరియు హమాస్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించే దిశగా ఏ దేశ అధ్యక్షుడు ఒక కొత్త ఒప్పంద ప్రతిపాదన తీసుకురావడం జరిగింది?
   1. జపాన్ 2. చైనా
   3. అమెరికా 4. బ్రిటన్

10. దేశంలోనే 150 ప్రధాన జలాశయాలలో నీటిమట్టం ఎంత శాతానికి పడిపోయినట్లు కేంద్ర జల సంఘం వెల్లడించింది?




   1. 23% 2. 32%
   3. 42% 4. 27%

11. ఇటీవల ఏ రాష్ట్రంలో పాఠశాల విద్యలో భాగంగా విద్యార్థులకు కృత్రిమ మేధా సంబంధిత జ్ఞానాన్ని అందించాలని నిర్ణయించడం జరిగింది?
   1. ఆంధ్రప్రదేశ్
   2. కేరళ 3. కర్ణాటక
   4. తెలంగాణ

12. వాణిజ్య ఎగుమతుల్లో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత శాతం వృద్ధిని నమోదు చేసింది?
   1. 2.63% 2. 4.63%
   3. 3.63% 4. 4.63%

13. ఐక్యరాజ్యసమితి పర్యావరణ విభాగంలో భాగమైన "కన్వెన్షన్ ఆన్ బయోలాజికల్ డైవర్సిటీ "సబ్సిడి యరీ సంస్థకు ఇటీవల చైర్మన్ గా ఎన్నికైన వారు?
   1. రవీంద్రారెడ్డి
   2. అచల్ రెడ్డి
   3. సురేష్ కుమార్
   4. అరవింద్ గోయల్

14. సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో లైంగిక వేధింపుల పై వచ్చే ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారానికి సంబంధించి ఎవరి నేతృత్వంలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది?
   1. జస్టిస్ వై. చంద్రచూడ్
   2. జస్టిస్. బి. వి. నాగరత్న
   3. జస్టిస్ మహాలక్ష్మి
   4. జస్టిస్ హిమా కోహ్లీ

15. ఇటీవల ఏ దేశానికి సంబంధించిన శాస్త్రవేత్తలు ప్రపంచంలోనే మొదటిసారిగా చెక్కతో ఉపగ్రహాన్ని తయారు చేయడం జరిగింది?
   1. అమెరికా 2. చైనా
   3. జపాన్ 4. జర్మనీ

16. 2024 లోక్ సభకు ఏడు దశలో జరిగినఎన్నికలకు సంబంధించి సరాసరి ఎంత శాతం పోలింగ్ నమోదు కావడం జరిగింది?
   1. 61.63%
   2. 66.71%
   3. 64.98%
   4. 69.16%

17. మొదటి హరిత హైడ్రోజన్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగ గెయిల్ ఇండియా ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించింది?
   1. ఉత్తర ప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
   3. గుజరాత్ 4. మహారాష్ట్ర

18. 77 వ కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో "అన్సర్టైన్‌రిగార్డ్" విభాగంలో ఉత్తమ నటిగా అవార్డు గెలుచుకున్న భారతీయ నటి ఈ క్రింది వారిలో ఎవరు?
   1. ఐశ్వర్యరాయ్
   2. ప్రియాంక చోప్రా
   3. అనసూయసేన్ గుప్తా
   4. దీపికా పదుకొనే

19. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో ఏడు దశల్లో కలిపిపోటీ చేస్తున్న అభ్యర్థుల్లో ఎంతమంది నిరక్షరాస్యులు ఉన్నారు?
   1. 121 2. 124
   3. 151 4. 135

20. లండన్ లో ప్రతిష్టాత్మకమైన "అమల్యూనే మహిళా సాధికారత పురస్కారం "అందుకున్న అర్తి ఏ రాష్ట్రానికి చెందినవారు?
   1. ఉత్తరప్రదేశ్ 2. మధ్యప్రదేశ్
   3. పశ్చిమబెంగాల్ 4. గుజరాత్

21. ఎవరెస్టు శిఖరాన్ని అత్యంత వేగంగా అధిరోహించిన మహిళగా రికార్డు సృష్టించిన ఫుంజోలామా ఏ దేశానికి చెందినవారు?
   1. శ్రీలంక 2. భారత్
   3. బంగ్లాదేశ్ 4. నేపాల్

22. టోలామ్ ఇటీవల ఏ దేశానికి కొత్త అధ్యక్షుడిగా నియమితులయ్యారు?
   1. నైజీరియా 2. కెన్యా
   3. వియత్నం 4. సూడాన్

23. ప్రపంచ ఆర్థిక వేదిక విడుదల చేసిన ప్రయాణ పర్యాటక అభివృద్ధి సూచి 2024 ప్రకారం భారత్ యొక్క ర్యాంక్?
   1. 37 2. 39
   3. 47 4. 59

24. ఎయిర్ ఇండియా చీఫ్ ఫైనాన్షియల్ అధికారిగా ఇటీవల ఎవరిని నియమించారు?
   1. సంజయ్ శర్మ
   2. రాహుల్ శర్మ
   3. జితేంద్ర కుమార్ సింగ్
   4. రాజీవ్ కుమార్

25. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన మరియు శక్తివంతమైన న్యూక్లియర్ స్టెల్త్ బాంబార్" బీ-21 రైడర్" చిత్రాలను ఏ దేశానికి చెందిన వాయుసేన తొలిసారిగా విడుదల చేసింది?
   1. అమెరికా 2. చైనా
   3. రష్యా 4. జపాన్

26. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ కు సంబంధించి ఈ క్రింది వానిలో సరైన వాటిని గుర్తించండి
   ఎ) కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతీయులు మూడు అవార్డులు దక్కించుకున్నారు.
   బి) పాయల్ కపాడియా దర్శకత్వం వహించిన 'ఆల్ వి ఇమాజిన్ అజ్ లైట్' చిత్రానికి గ్రాండ్‌ప్రిక్స్ అవార్డు దక్కింది.
   సి) 'ద షేమ్‌లెస్' చిత్రంలో తన నటనకు గానూ అనసూయసేన్ గుప్తా 'అన్ సైర్టెన్ రిగార్డ్' విభాగంలో ఉత్తమ నటి అవార్డును సాధించారు.
   డి) 'ద షేమ్‌లెస్' చిత్రాన్ని బల్గేరియా దర్శకుడు కన్‌స్టాన్టిన్ బోజనోవ్ తెరకెక్కించారు.
   1. ఎ,బి,సి 2. ఎ,బి,సి,డి
   3. బి,సి,డి 4. ఎ,బి,డి

27. బ్రిటీష్ సిట్‌కామ్ వీ ఆర్ లేడీ పార్ట్స్ అన్న సిరీస్‌లో నటించిన ప్రముఖ వ్యక్తి ఎవరు.
   1. మలాలా యూసఫ్‌జాయి
   2. అనసూయసేన్ గుప్తా
   3. ప్రియాంక చోప్రా
   4. పై వారెవరూ కాదు

28. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'సన్‌ఫ్లవర్స్ వర్ ది ఫస్ట్ వన్స్ టు నో' చిత్రం స్టూడెంట్ డైరెక్టర్ విభాగంలో 'లా సినెఫ్' పురస్కారానికి ఎంపికైంది. దర్శకత్వం వహించినదెవరు
   1. చిదానంద ఎస్ నాయక్
   2. అనసూయసేన్ గుప్తా
   3. కన్‌స్టాన్టిన్ బోజనోవ్ 4. పై వారెవరూ కాదు

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)1 | 2)3 | 3)4 | 4)1 | 5)2 | 6)4 |
| 7)1 | 8)2 | 9)3 | 10)1 | 11)2 | 12)1 |
| 13)2 | 14)4 | 15)3 | 16)3 | 17)2 | 18)3 |
| 19)1 | 20)1 | 21)4 | 22)3 | 23)2 | 24)1 |
| 25)1 | 26)2 | 27)1 | 28)1 | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. తెలుగు పత్రికలలో విద్యకు సంబంధించిన అనుబంధాలలో ప్రత్యేక స్థానం పొందిన 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీఎస్పీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగలఅధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ'ఇమెయిల్(suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

## రాజధాని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన

# సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

**తుళ్లూరు మేజర్ న్యూస్.** అమరావతి రాజధాని ప్రాంతంలో ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సిఆర్డిఏ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈనెల 12 న కొత్త ప్రభుత్వం కొలువు దీరనున్న నేపథ్యంలో సిఎస్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.గత చంద్రబాబు ప్రభుత్వం అమరావతి రాజధానిని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టగా గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ఐదేళ్ళుగా రాజధాని ప్రాంతంలో నిర్మాణ పనులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి.ప్రస్తుతం మరలా అపనులన్నీ శర వేగంగా పున:ప్రారంభం అయ్యేందుకు అవకాశం ఉన్నందున సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ చార్జి తీసుకున్న రెండు రోజుల్లోనే రాజధాని ప్రాంతంలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమరావతి రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే గత నాలుగైదు రోజులుగా రాజధాని ప్రాంతంలో 83 జెసిబిలు, టిప్పర్లు వంటి యంత్రాలతో రాజధాని శంఖు స్థాపన ప్రాంతంలోను,సీడ్ యాక్సిస్ రహదారి,కరకట్ట రహదారి సహా ఇతర మాస్టర్ ప్లాన్ లోని ప్రధాన రహదారులు వెంబడి చిన్న చిన్న మరమ్మత్తులు నిర్వహించడం,తుప్పలు తొలగించడం,విద్యుత్ దీపాల పునరుద్ధరణ వంటి పనులను సిఆర్డిఏ అధికారులు చేపట్టారు. ఈనెల 12 న నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే అమరావతి రాజధాని నిర్మాణాన్ని శరవేగంగా ముందుకు తీసుకువెళ్ళేందుకు అవసరమైన



కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్న నేపథ్యంలో సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పర్యటననిర్వహించారు.గతంలో 2014లో అమరావతి రాజధానికి శంఖుస్థాపన జరిగిన సమయంలో ప్రస్తుత సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ కమీషనర్ గా ఉండడంతో ఆయనకు రాజధాని నిర్మాణానికి సంబంధించిన పనులపై పూర్తి అవగాహన ఉంది. సిఎస్ పర్యటనలో భాగంగా రాజధాని ప్రాంతంలో అసంపూర్తి నిర్మాణ పనులతో మధ్యలో ఆగిపోయిన వివిధ భవన నిర్మాణాలను పరిశీలించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి సంబంధించి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయుని పాలెంలోని సిఆర్డిఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. తదుపరి అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎంఎల్ఏల క్వార్టర్లు,ఎపి ఎన్జిఓ ఉద్యోగుల నివాస భవన సముదాయాలను సిఎస్ పరిశీలించారు.అలాగే 10 ఎంఎల్డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,హేపీ నెస్ట్ వంటి నిర్మాణాలను సిఎస్ పరిశీలించారు.అదే విధంగా ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న హైకోర్టు అదనపు భవన సముదాయాన్ని కూడా సిఎస్ పరిశీలించారు.అనంతరం నూతన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే అమరావతి రాజధాని ప్రాంతంలో పనులను శరవేగంగా ఏవిధంగా ముందుకు తీసుకువెళ్ళాలనే దానిపై సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సిఆర్డిఏ అధికారులతోచర్చించారు.ఈపర్యటనలో సిఎస్ తో పాటు సిఆర్డిఏ కమీషనర్ వివేక్ యాదవ్,అదనపు కమీషనర్, ఎస్ఇ తదితర ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను..

(మొదటి పేజీ తరువాయి)

ఆయన 2024 లో గుంటూరు లోక్‌సభ స్థానానికి పోటీ చేశారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న 8,360 మంది అభ్యర్థుల్లో పెమ్మసాని అత్యధిక ఆస్తులు కలిగి ఉన్నారు.. ఈ విషయాన్ని ఎన్నికల అప్పుడు పేర్కొన్న ఆయన ఆస్తుల జాబితాను బట్టి తెలుస్తోంది.

**కేంద్ర కేబినెట్‌లో పెమ్మసానికి దక్కిన స్థానం**

కేబినెట్‌లో మంత్రి పదవులు దక్కించుకున్న వారిలో . గుంటూరు నుంచి తొలిసారి విజయం దక్కిం చుకున్న ఎన్నారై పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. కొత్తగా కొలువుదీరనున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఏపీలో టీడీపీ నుంచి ఇద్దరికి అవకాశం దక్కింది. ఈ ఇద్దరు కింజారపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం రాత్రి రాష్ట్రపతి భవనంలో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో కేంద్ర మంత్రిగా పెమ్మసాని ప్రమాణ స్వీకారం దీంతో తెలుగుదేశం పార్టీ క్యాడర్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉండగా ముందుగా ప్రచారంలో ఉన్నట్టుగా.. ఆంధ్రప్రదేశ్లో గెలుపొందిన తెదేపా ఎంపీలలో ముగ్గురికి కాకుండా... మోడీ ఇద్దరికి అవకాశం కల్పించారు. వీరిని కీలకమైన కేబినెట్ మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. కేబినెట్ అంటే... అత్యంత కీలకమైన వర్గం. ప్రధాని నరేంద్రమోడీ నిత్యం పర్యవేక్షిస్తుంటారు. అదేవిధంగా ప్రతి బుధవారం కూడా.. ఆయన వీరితో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటారు. కీలక నిర్ణయాలు.. కూడా కేబినెట్ తోనే చర్చిస్తారు. దీంతో తొలిసారి టీడీపీకి కేబినెట్‌లో మంత్రి పదవులు దక్కడం నిజంగానే ఒక గొప్ప అవకాశమనే చెప్పాలి. ఇక, కేబినెట్‌లో మంత్రి పదవులు దక్కించుకున్న గుంటూరు తొలిసారి విజయం దక్కిం చుకున్న ఎన్నారై పెమ్మసాని చంద్రశేఖర్ ప్రమాణస్వీకారం చేశారు.. ఈ మేరకు వీరికి కేంద్రం నుంచి ఒకరోజు ముందే ఫోన్లు కూడా అందాయి. ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు.. వీరు కూడా.. మంత్రులుగా ప్రమాణం స్వీకారం చేశారు.

**కింజరాపు రామ్మోహన్ నాయుడు..**

తనతండ్రి ఎర్రన్నాయుడు హఠాన్మరణం తర్వాత.. రాజకీయాల్లోకి వచ్చారు. 2014, 2019లలో శ్రీకాకుళం నుంచి విజయం దక్కించుకన్నారు. పార్టీ తరఫునే కాకుండా.. రాష్ట్రం తరఫున కూడా.. ఆయన పార్లమెంటులో మంచి గళం వినిపించారు. ఇక, గుంటూరునుంచి తొలిసారి పోటీ చేసిన.. ఎన్నారై.. పెమ్మసాని విజయం దక్కించుకున్నారు. పెమ్మా సానికి కూడా సమస్యల పట్ల మంచి అవగాహన ఉంది. చక్కటి వాక్చాతుర్యమున్న నేర్పరిగా ఆయన గుర్తింపు ఉంది. ఆయనకు కేబినెట్ లో మంత్రి పీఠం దక్కడం.. విశేషం.. ఇక, శాఖల విషయానికి వస్తే.. కింజరాపు రామ్మోహన్ నాయుడుకు.. కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలు దక్కనున్నాయని తెలుస్తోంది. ఇక, పెమ్మసానికి ఆర్థిక శాఖ సహాయ మంత్రి పదవి దక్కనున్నట్టు తెలుస్తోంది. వీరు ఆదివారం సాయంత్రం మోడీతోపాటు ప్రమాణ స్వీకారం చేశారు. వీరికి సోమవారం సాయంత్రం లోగా మంత్రివర్గంలో శాఖలు కేటాయించే అవకాశం ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధినేత కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.

**ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

'పెమ్మసాని చంద్రశేఖర్ అనే నేను.. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని' అంటూ గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం నమోదు చేసిన పెమ్మసాని చంద్రశేఖర్ రాష్ట్రపతి భవన్ ముంగిట ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార వేదికపై కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం ఆదివారం చేశారు. ప్రధానమంత్రిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేసిన నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఏడు దేశాల అధ్యక్షులు, దేశ, రాష్ట్ర నాయకుల సాక్షిగా ఆయన ఈ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఆయన ప్రమాణ స్వీకారం చేసినంత సేపు యావత్ గుంటూరు పార్లమెంటు ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఆయన ఎప్పుడెప్పుడు ప్రమాణస్వీకారం చేస్తారా! అని ఆదివారం ఉదయం నుంచి అభిమానులు, కార్యకర్తలు గుంటూరు, నరసరావుపేట జిల్లాల్లో వేచి చూశారు. దాదాపు 45 ఏళ్ల తర్వాత గుంటూరు పార్లమెంటుకు కేంద్రం మంత్రి పదవిని తీసుకొచ్చిన పెమ్మసాని చంద్రశేఖర్ కు పార్లమెంటు ప్రజలతోపాటు యావత్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మహిళా స్వావలంబన చంద్రబాబుతోనే సాధ్యం - గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీ సాధ్యమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆదివారం గుంటూరులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో టీడీపీ అభ్యర్థిగా గళ్ళా మాధవి 51,000 పై మెజారిటీ తో గెలిచిన సందర్భముగా మహిళలు విజయోత్సవ వేడుకల సభ నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.... విజయోత్సవ వేడుకల్లో పాల్గొనటం చాలా ఆనందంగా ఉంది. చంద్రబాబు పేరు ఎత్తగానే ఆయన చేసిన అభివృద్ధి ఐటిఈ గవర్నమెంట్ సంస్కరణలో కాదు సమాజంలో మహిళలు ఎదగడానికి చేసిన కృషి గుర్తొస్తుంది. రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించి, మద్యపానం నిషేధం అమలు చేసారు. ఎన్టీఆర్ హయాంలో ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో పాటు మహిళా కమిషన్ తీసుకొచ్చారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మహాశక్తి కార్యక్రమాన్ని తీసుకురావడం చారిత్రక నిర్ణయం. మహిళలు ఎదగడానికి చంద్రబాబు ఎన్నో పథకాల శ్రీకారం చుట్టారన్నారు.

## దేవాలయాల్లో మొక్కులు తీర్చుకున్న ఎన్డీఏ శ్రేణులు



**తాడికొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలోని అమరావతి రాజధాని దీక్ష శిబిరం నిర్వాహకుల ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా గ్రామంలోని మసీదులకు, చర్చిలకు, దేవాలయాలకు తిరుగుతూ, మొక్కులు చెల్లించి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ చరిత్రలోనే కనివిని ఎరుగని మెజార్టీతో గెలిపించిన ఉమ్మడి పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధనికుల హరిబాబు, కాలిశెట్టి మోహన్ రావు, తాయి కాంతికిరణ్, చొప్పర యాకోబు, ఉండవల్లి చిట్టయ్య, కోలికపూడి రమేష్, నీలాద్రి వెంకటేశ్వరరావు, కొణతాల ఏసుబాబు, అనిషా, షేక్ రఫీ, షేక్ మాబు, కాశంశెట్టి పున్నయ్య, సదాశివరావు, చింతలలంక నాంచారయ్య, ఈద రవి, కామ్మెల అనిల్, వనమా మణికుమార్, మొగిలి గోపి, దనేకుల చిన్న ,కోటపాటి శ్రీను, నీరుకొండ పెద్దబ్బాయి, దనేకుల నాగేశ్వరరావు, ముమ్వా రవి, ఎర్ర నరసింహారావు, జొన్నలగడ్డ సదా, పెద్ది తిరుపతిరావు, కంతేటి అంజయ్య, త్రిపురనేని అప్పారావు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్**



స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం తెలుగు హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం జరిగింది. తొలుత ఆలయ అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యన్.టి.ఆర్.జిల్లా భద్రిరాజు పాలెం గ్రామం ప్రకాశ్ శర్మ శిష్య భజన బృందం 41రోజు దీక్ష చేసి 41 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కీబోర్డుపై హమిరెడ్డి దుర్గాప్రసాద్, పాడ్స్‌పై రాజష్ వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమాన్ని యం.వి. రత్తయ్య, సుజాత దంపతులు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం దేవాలయ పాలకవర్గం వారు ప్రకాశ్ శర్మ శిష్యబృందాన్ని, నిర్వహకులను ఘనంగా సత్కరించారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :** ఆదివారం ప్రకటించిన అల్ ఇండియా



జేఈఈ అడ్వాన్స్ 2024 ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో సత్తా చాటారు. రహేతం కేడియా 4వ ర్యాంకు, తో పాటు పుట్టి కుశల్ కుమార్ 5 ర్యాంక్ రాజదీప్ మీశ్రా 6 ర్యాంక్, , డి. హేమంత్ దోషి,9 ర్యాండు, ఏ.శిధ్విక్ సుహాస్ 10వ ర్యాంకులు సాధించారు.గుంటూరు జోన్ నుండి అన్ని కేటగిరిలో కలిపి కే సుమంత్ రెడ్డి 44 ర్యాంకు, పి.పవన్ కుమార్ 88వ ర్యాంకు బి అనిల్ నాయక్ 129 ర్యాంక్ డి వైశాలి 155 ర్యాంక్, కే లోకేష్ 185 ర్యాంక్, జి బిల్విక 318 ర్యాంక్ పి జ్యోతిక 423 వ ర్యాంక్,తేజ వర్ధన్ 591 ర్యాంక్కే విష్ణు సాయినాథ్ 620 ర్యాంక్ తో పాటు 20 మంది విద్యార్థులు వెయ్యిలోపు ర్యాంకులను,32 మంది విద్యార్థులు 2000 లోపు ర్యాంకులను,62 మంది విద్యార్థులు 5వేల లోపు ర్యాంకులను, 120 మంది విద్యార్థులు పదివేల లోపు ర్యాంకులు సాధించరు. ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్ డీన్స్ కిషోర్ కుమార్, చంద్రశేఖర్, క్రిష్ణ అసోసియెట్ డీన్ హరిబాబు, ప్రిన్సిపాల్స్ బాల సుబ్రమణ్యం ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి పేరంట్స్ కు,ఆధ్యాపకులు అభినందనుల తెలియజేసినారు.

## పెమ్మసానికి శుభాకాంక్షలు తెలిపిని మన్నవ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పార్లమెంటు సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేకర్‌కు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నాట్స్ మాజీ అధ్యక్షుడు ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ సామాన్యుడిగా మొదలయ్యి స్వయంకృషితో అసామాన్యుడిగా ఎదిగి నేత పెమ్మసాని అని కొనియాడు. ఈనాడు కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన నా స్నేహితుడు, అప్తుడు, గుంటూరు పార్లమెంట్ సభ్యుడు, కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అని అన్నారు.

## జేఈఈ అడ్వాన్స్డ్ 2024 ఫలితాలలో సత్తా చాటిన భాష్యం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జేఈఈ అడ్వాన్స్డ్ - 2024 ఫలితాలలో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో సంచలనం సృష్టించిందని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ రామకృష్ణ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో భాష్యం ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు ఎం.సాయియశ్వంత్రెడ్డి ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 50వ ర్యాంకు, ఎం.జిష్ణుసాయి ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 62వ ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో విజయకేతనం ఎగురవేశారన్నారు.ఈ కేటగిరిలలో ఎం.సాయియశ్వంత్రెడ్డి 5వ ర్యాంకు, పి.గౌతమి 19వ ర్యాంకు, కె.శ్రేయ 23వ ర్యాంకు, కె. జాషువా వివేక్ 26వ ర్యాంకు, జి.జాన్ 36వ ర్యాంకు, ఎం. అర్జున్కుమార్ 37వ ర్యాంకు, కె. హర్షిత 43వ ర్యాంకు, కె. చైతన్య 52వ ర్యాంకు, పి.శ్యామ్ 61వ ర్యాంకు, డి. భరత్చంద్ర 86వ ర్యాంకులతో పాటు ఆలిండియా 100లోపు 12 ర్యాంకులు వచ్చాయన్నారు. 200లోపు 20 ర్యాంకులు, 500లోపు 51 ర్యాంకులు, 1000లోపు 86 ర్యాంకులు. 2000లోపు 107 ర్యాంకులు - 5000లోపు 193 ర్యాంకులు సాధించడంతో పాటు ఐఐటి సెలెక్షన్స్లో ఆలిండియా ఆల్టైం ది బెస్ట్గా నిలిచిందని కొనియాడారు. అన్ని పోటీ పరీక్షా ఫలితాలలో ఆల్రౌండర్స్ గా నిలుస్తున్న భాష్యం ఐఐటి అకాడమీ విద్యార్థులను చూస్తే గర్వంగా ఉందన్నారు. ఈ అద్భుత ఫలితాలను పక్కా ప్రణాళికతో కూడిన మా భాష్యం ఐఐటి ఫౌండేషన్ కరిక్యులమే ముఖ్య కారణని కొనియాడారు. అనంతరం భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావులు విద్యార్థులను అభినందించారు.





## వీర మహిళలు,జనసేన నాయకుల పాదయాత్ర

**మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్**

పిఠాపురంలో జన సేన అధినేత పవన్ కళ్యాణ్ భారీ విజయం సాధించడంతో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ ఇంద్ర కీలాద్రి అమ్మవారి దేవస్థానం వరకు ఆదివారం జనసైనికులు, వీర మహిళలు పాదయాత్ర నిర్వహించారు తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ఆద్వర్యంలో పాదయాత్ర జరిగింది. మంగళగిరిలోని జన సేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వీర మహిళలు, జనసేన నాయకులు పాదయాత్ర చేపట్టారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయం సాధించడంతో జన సేన కేంద్ర కార్యాలయం నుంచి విజయవాడ ఇంద్ర కీలాద్రి అమ్మవారి దేవస్థానం వరకు పాదయాత్రగా వెళ్ళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోనున్నారు. ముందుగా జనసేన కేంద్ర కార్యలయం నుంచి ఈ కార్యక్రమాన్ని జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద ఎత్తున జన సైనికులు వీర మహిళలు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్రను తిరిగి రాయాలంటే నరేంద్రకే సాధ్యం : దేశంశెట్టి సూర్య






**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు నియోజవర్గంలో చరిత్ర తిరిగి రాయా లంటే నరేంద్ర కే సాధ్యమని జనసేన పార్టీ నాయకులు దేశం శెట్టి సూర్య పేర్కొన్నారు. కూటమి అభ్యర్థిగా గెలుపొందిన ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను ఆదివారం ఆయన ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు ముందుగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఓటు అనే ఆయుధంతో అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్ళతో పెకిలించి 6 సారి కూటమి బలపరిచినటువంటి తెలుగుదేశం అభ్యర్థి నరేంద్ర కుమార్ పొన్నూరు నియోజవర్గంలో అధిక మెజారిటీతో గెలిపించినటువంటి జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులకు కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.శాసనసభ్యులు ధూళిపాళ్ల ఆధ్వర్యంలో నియోజవర్గని అభివృద్ధి సంక్షేమం కోసమే కూటమి నాయకులందరూ పనిచేయాలని ఆయన అన్నారు. పొన్నూరు పట్టణ 18 ,19 వార్డు జనసేన నాయకులు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని ధూళిపాళ్ల నీ దుశాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకులు గోపి, పోడకట్ల ప్రసాద్, నాగ మహేష్ ఇతర జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## రాజధాని ప్రాంతంలో సిఎస్ సుడిగాలి పర్యటన..

**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని ప్రాంతంలో ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహించారు.ఈనెల 12 న కొత్త ప్రభుత్వం కొలువు దీరనున్న నేపథ్యంలో సిఎస్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అసంపూర్తి నిర్మాణ పనులతో మధ్యలో ఆగిపోయిన వివిధ భవన నిర్మాణాలను సిఎస్ పరిశీలించారు.ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయుని పాలెంలోని సిఆర్డిఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. తదుపరి అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎంఎల్ఏల క్వార్టర్లు, ఎపి ఎన్జిఓలో నివాస భవనాలసముదాయాలను సిఎస్ నిరబ్ కుమార్ ప్రసాద్ పర్యవేక్షించారు రాజధాని అమరావతి లో25 ప్రతిపాదనలు సిద్ధం గా ఉన్నాయి అన్నారు సి ఎం గా చంద్రబాబు నాయుడు తదనంతరం అమరావతి లో అభివృద్ధి పనులు ముమ్మరంగా



చేయడానికి సన్నాహాలు జరుగుతున్నయి అన్నారు శంకుస్థాపన ప్రదేశం లో సి ఎస్ కు అమరావతి రైతులు పచ్చకండువా కప్పారు. అనంతరం హైకోర్టు ప్రాంతం తదితర చోట్ల సిఎస్ పరిశీలన చేశారు. పర్యటనలో సిఎస్ తో పాటు సిఆర్డిఏ కమీషనర్ వివేక్ యాదవ్,అదనపు కమీషనర్, ఎస్ఇ తదితర ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా బీజేపీ నాయకుల సంబరాలు







వినుకొండ, మేజర్‌న్యూస్
పట్టణంలోనిశివయ్య స్తూపం సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా బాణసంచా టపాసులు కాల్చి ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో ముచ్చటగా మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం చాలా అందంగా ఉందని అన్నారు. ఎన్డీఏ కూటమి లో చంద్రబాబు నాయుడు కలవడం వలన రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ఎర్రగొండపాలెం ఇంచార్జి ఎనుముల నాగేశ్వరరావు,వినుకొండ కన్వీనర్ యార్లగడ్డ లెనిన్ బాబు,బిజెపి కార్యకర్తలు అనిల్, అప్పలరాజు, దేవతి,చిన్న నరసింహారావు,నారిశెట్టి మహేష్,వినుకొండ జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు,వేదాల వెంకటేష్,టిడిపి నాయకులు పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ ఆయబ్ ఖాన్,సుభాష్ చంద్రబోస్,షేక్ బాల,30వ వార్డు అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు,29వ వార్డు ప్రసాద్, మేడం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రొంపిచర్ల మాజీ మార్కెట్ యార్డు చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే అరవింద బాబు



నరసరావుపేట, మేజర్‌న్యూస్
ప్రమాదవశాత్తు తనకు తానుగా జారి పడి గాయాలపాలై చికిత్స పొందుతున్న రొంపిచర్ల మాజీ మార్కెట్ చైర్మన్ లింగ వెంకటేశ్వర్లను నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవిందబాబు పరామర్శించారు. కర్లకుంట గ్రామంలోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా వెళ్లి కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నియోజ కవర్గంలో గెలుపు కోసం చేసిన సేవలు,పోరాట పఠిమ ఎన్నటికి మరచి పోలేమన్నారు. ఇలాంటి నాయకులు ఉన్నంత వరకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి తిరుగులేదని డా. చదలవాడ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద బ్రాహ్మణులకు నిత్యవసర సరుకుల పంపిణీ







వినుకొండ, మేజర్‌న్యూస్
ప్రతి నెలా ఆర్థికంగా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబములను వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆదుకొనే దిశలో భాగంగా ఆదివారం జివి మాధవ రావు ఆఫీస్ నందు నిరుపేద బ్రాహ్మణ కుటుం బాలకు బియ్యం మరియు నూతనవస్త్రములు బహు కరణ చేశారు. ఈనెలలో దాతలు అయిన చింత లచెర్వు రాఘవేంద్ర రావు,చామర్తి భవాని శంకర్, గొర్తి నాగరాజు,దారా రామ మూర్తి, జి మారుతి మహాలక్ష్మి,మౌనిక,మరియు ఆర్యవైశ్య ప్రముఖులు అన్నా వీర బ్రహ్మం, నాగమల్లేశ్వరి ల సహాయ సహ కారములతో ఆరు కుటుంబాలకు బియ్యం,నూతన వస్త్ర బహుకరణ చేయటం జరిగినది. ఈ సం దర్భంగా మాధవరావు మాట్లాడు తూ ఎవరికి అయి నా వస్తు రూపేణా ధర్మం చేయండి కానీ నగదు రూపేణా ధర్మం చేయకండి అని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంనకు ధూళిపా ళ్ళ నాగేశ్వరావు,భువనగిరి సుబ్రహ్మ ణ్యం,ఎస్ ఎస్ వై శాస్త్రి,చింతలపూడి భద్రయ్య, భాగవతుల రవి కుమార్,అచ్యుత సుబ్బారావు,అన్నా ప్రగడ వెం కటేశ్వరరావు,ఎంవి శర్మ తదితరులు హాజరయ్యారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

సత్తెనపల్లి,మేజర్‌న్యూస్
పట్టణం 25వ వార్డులో మహారాష్ట్ర వీధిలో ఏర్పాటుచేసిన హైందవ సామ్రాజ్య స్థాపకుడు ధైర్యానికి ప్రతిరూపమైన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ నూతన విగ్రహాన్ని గుంటూరు నగర మాజీ మేయర్, సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలు, నియోజకవర్గ నాయకులు కన్నా నాగరాజు పాల్గొన్నారు





# ఆల్ ఇండియా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం





వినుకొండ, మేజర్‌న్యూస్
విశ్వ సాయి జూనియర్ కళాశాలలో ఆల్ ఇండియా నీట్ లో ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ వారం విడుదలైన 2024 ఆల్ ఇండియా అండర్ గ్రాడ్యుయేట్ నీట్ రిజల్ట్స్ లో విశ్వసాయి విద్యార్థులు పల్నాడు జిల్లా లోనే టాప్ వన్ ర్యాంక్ సాధించడం జరిగింది. ఈసందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను దానికి కృషిచేసిన అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. అలాగే కళాశాల తరఫున పూర్వవిద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. విద్యార్థులు బాబీ ఆంటోనీ 720 కి 620 మార్కులు,ఎస్డి యాస్మిన్ 720 కి 513 మార్కులు సాధిం చారు. ప్రస్తుతం కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసు కున్న విద్యార్థిని కాకుమాను తేజస్విని 720 కి 507మా ర్కులు సాధించి టౌన్ ఫస్ట్ మరియు పల్నాడు జిల్లా అత్యుత్తమ ర్యాంకుగా నిలవడం జరిగింది. అంతేగాక కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు పరీక్ష రాయగా ఐదుగురు నీట్ పరీక్షలో క్వాలిఫై కావడం జరిగింది అని చెప్పుటకు కళాశాల యాజమాన్యం సంతోషిస్తుంది. ఈ ర్యాంకు సాధించేందుకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ఈ ర్యాంకు సాధించేందుకు కృషిచేసిన అధ్యాపకులు బయాలజీ అధ్యాపకురాలు శ్రీమతి డి సుహాసిని మరియు ప్రిన్సిపాల్ మరియు కెమిస్ట్రీ ఫ్యాకల్టీ శ్రీమతి శ్రీవల్లి పావని, ఫిజిక్స్ అధ్యాపకులు డాక్టర్ కె రామారావు లనుయాజమాన్యం సన్మానించడం జరిగింది.

# వేధింపులకు.. యువకుడు బలి

**అధికార పార్టీ ఆగడాలకు మరో యువకుడు బలయ్యాడు. తెలుగుదేశం, జనసేన, పోలీసుల వేధింపులు తాళలేక రెంటపాళ్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువనేత కొర్లకుంట నాగమల్లేశ్వరరావు అర్ధాంతరంగా తనువుచాలించాడు. తల్లిదండ్రులను, గ్రామాన్ని శోకకసంద్రములో నెట్టిన దారుణ సంఘటన ఇది. మృతుని తండ్రి కొర్లకుంట వెంకటేశ్వర్లు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ...**



- గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ వైఎస్సార్సీపి యువనేత మృతి
- ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు మృతితో
- శోక సంద్రంలో రెంటపాళ్ళ
- జనసేన, తెదేపా నేతలు ,రూరల్ సీఐ వేధింపులే కారణం
- పాత్రికేయులతో మృతుడి తండ్రి కొర్లకుంట వెంకటేశ్వర్లు

సత్తెనపల్లి రూరల్, మేజర్న్యూస్

సత్తెనపల్లి మండల పరిధిలోని రెంటపాళ్ల గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కొర్లకుంట నాగమల్లేశ్వరరావు ను ఎన్నికల లెక్కింపు రోజైన నాలుగో తేదీన పోలీసులు తీసుకువచ్చి స్టేషన్లో నిర్బంధించారు. కూటమి విజయం వైపు అడుగులు వేస్తున్న సమయంలోనే తెదేపా, జనసేన నాయకులు కొర్లకుంట నాగమల్లేశ్వరరావు నివాసం పై దాడికి యత్నించారు. ఇంట్లో మహిళలను భయపెట్టారు. ఈ విషయాన్ని ఆయన కూతురు స్టేషన్లో ఉన్న నాగమల్లేశ్వరరావు ఫోన్ చేయగా.. మాట్లాడుతున్న ఫోనును సీఐ లాక్కొన్నారు. ఇంటి దగ్గర జరుగుతున్న దారుణాన్ని మల్లేశ్వరకు తెలియనివ్వలేవు. రెండు రోజులపాటు స్టేషన్లో నిర్బంధించారు. రెంటపాళ్ళ వెళితే ప్రత్యర్థులు దాడి చేసి నిన్ను చంపేస్తే మాకు సంబంధం లేదని , ఊరు వదిలి వెళ్లకపోతే రౌడీషీట్ ఓపెన్ చేయించి, కాల్చి పడేస్తానని రూరల్ సీఐ రాజేష్ బెదిరించి ..నా కొడుకు చావుకు కారణమయ్యాడని తండ్రి కొర్లకుంట వెంకటేశ్వర్లు ఆరోపించారు . కన్నీటి పర్యం తమయ్యారు. తేదాపా, జనసేన నాయకులు కొర్లకుంట ఇంటి మీదికి వెళ్లి దాడికి కారణము లేకుండా పోలీసులు స్టేషన్లో నిర్బంధించడం సిఐ బెదిరించడం వంటి కారణాలతో మానసిక వేదనకు గురైన నాగమల్లేశ్వరరావు 6 వ తేదీ ఉదయం గడ్డి నిర్మూలన మందు సేవించాడు. గుంటూరు ప్రైవేటు వైద్యశాల చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. చికిత్స పొందుతున్న తరుణంలోనే మాజీ మంత్రి అంబటి రాంబాబు, ప్రస్తుత శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణలుగుంటూరులో పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

**శోకసంద్రములో కుటుంబ సభ్యులు.**

వైయస్సార్సీపి యువనేత, రెంటపాళ్ల ఉపసర్పంచ్ నాగమల్లేశ్వరరావు అకాల మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రములో మునిగిపోయారు. గ్రామస్తులు ,. నియోజవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు భారీగా తరలివచ్చారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే అరవింద బాబు



నరసరావుపేట, మేజర్న్యూస్: గెలిచిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామిగా నిలవడం సంతోషంగా ఉందని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు అన్నారు.నరసరావుపేట పట్టణంలోని దీప్తి స్కూల్,సత్తెనపల్లి బైపాస్ రోడ్డులోని వాటర్ ప్లాంట్ ప్రారం భోత్సవంలో పాల్గొన్నారు.ప్రజలకు సేవ చేయడంలో తాను ఎప్పుడూ ముందంజలో ఉంటానని హామీ ఇచ్చారు.పదేళ్లుగా ప్రజలు ఎన్నో అవస్థలకు గురయ్యారు. అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రజలకు అందించడం లో తాను భాగస్వామిగా నిలుస్తానని డా. చదలవాడ పేర్కొన్నారు.

## కౌలు రైతు ఆత్మహత్య

మాచవరం, మేజర్న్యూస్: అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పిన్నెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై అమీన్ ఉద్దీన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిన్నెల్లి గ్రామానికి చెందిన చవడబోయిన బోర్రయ్య 58 తనకున్న 80 సెంట్లు పొలంతోపాటు మరో నాలుగు ఎకరాలు పొలం కౌలుకు తీసుకొని రెండేళ్లుగా మిర్చి పంట సాగు చేస్తున్నాడు. అయితే పంటలు సక్రంగా పండక పండిన గిట్టుబాటు ధర లభించక సుమారు రూ. 12 లక్షల వరకు అప్పులు పాలయ్యాడు. అప్పులు ఎక్కువ కావడంతో మనస్థాపానికి గురై శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కుమారుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు ఎస్సై అభివృద్ధి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## గుంటూరు స్టేడియంలోని జిమ్ కు ఎన్టీఆర్ పేరు




గుంటూరు, మేజర్ న్యూస్: గుంటూరు నగరం బృందావన్ గార్డెన్స్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలోని జిమ్కు ఆదివారం ఉదయం ఎన్టీఆర్ పేరు పెట్టారు. టీడీపీ హయాంలో భవనం నిర్మించి జిమ్ ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దానికి వైఎస్ఆర్ పేరు పెట్టారు. ఇవాళ టీడీపీ శ్రేణులు భవనం వద్ద శిలాఫలకం, వైఎస్ఆర్ పేరును తొలిగించి ఎన్టీఆర్ అక్షరాలను ఏర్పాటు చేశారు.

# తురకపాలెం లో టీడీపీ విజయోత్సవ ర్యాలీ

మాచవరం, మేజర్న్యూస్

మాచవరం మండలంలోని తురకపాలెం గ్రామంలో ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డీజే పాటలతో తీర్మానంతో, తీన్మార్ డ్రమ్స్ తో భారీ ర్యాలీ నిర్వహించారు. గురజాల నియోజకవర్గంలో ఎన్నడూ లేని మెజార్టీ టిడిపి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు రావటం జరిగిందని టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని టిడిపి మండల తెలుగు యువత ఫేక్ అస్సాన్వలి అన్నారు. గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తురకపాలెం లో నారా చంద్రబాబు నాయుడు ఫోటో, యరపతినేని శ్రీనివాసరావు ఫోటో, పవన కళ్యాణ్ ఫోటోలతో భారీ కేకులు ఏర్పాటు చేసి టిడిపి నాయకులు కార్యకర్తలతో కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంచారు. ఈ ర్యాలీలో మహిళలు యువకులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. నరసరావుపేట పార్లమెంటరీ మైనార్టీ సెక్రటరీ, మాజీ సర్పంచ్ షేక్ మాబు వలి, టిడిపి మండల మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ షేక్ అల్లావుద్దీన్, తురకపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ మాబు, తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు





ఈపూరు, మేజర్న్యూస్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఆదివారం గ్రామంలోని అంకాల పరమేశ్వరి అమ్మవారికి తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కులు తీర్చుకున్నారు.మండలంలోని ఈపూరు గ్రామంలో కూటమి అధికారంలోకి వచ్చిన సందర్భంగా,ప్రియతమ నాయకులు జీ వి ఆంజనేయులు భారీ మెజారిటీతో గెలిచి శాసనసభ్యుడు అయినందుకు గాను గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామస్తులు అందరూ కలిసి అంకాల పరమేశ్వరి అమ్మవారికి పొట్టేళ్ళు కోసి మొక్కులు తీర్చుకు న్నారు. గ్రామంలోని మరియు మండలంలోని నాయ కులం దరికీ అన్నదానం కార్యక్రమం నీఫవహిం చా రు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మరియు గ్రామ పార్టీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## మాచవరంలో బోనాల పండుగ



మాచవరం, మేజర్న్యూస్

మాచవరంలో బోనాల పండగ ఆదివారం ఎంతో వైభవంగా నిర్వహించారు.

పాతపాటేశ్వరి అమ్మవారితో పాటు పలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు ముందుగా బస్టాండ్ సెంటర్లోని బొడ్రాయికి నీళ్లు పోసి అనంతరం గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి ఆయా దేవాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు కులమత బేధాలు లేకుండా గ్రామస్తులు అందరు కలిసి ఈ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వైభవంగా ముగిసిన శ్రీ జేష్ఠ లక్ష్మీ సమేత శ్రీ శనీశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు







వినుకొండ, మేజర్‌న్యూస్: దేశంలోనే రెండవదిగా మన రెండు తెలుగు రాష్ట్రాలలోనే మొట్టమొదటిదిగాను సతీ సమేతంగా నిర్మాణం జరిగి వైభవంగా పూజలు జరుపుకుంటున్న మహిమాన్విత శ్రీ జేష్ఠ లక్ష్మీ సమేత శ్రీశనీశ్వర స్వామి దేవస్థానం నందు నేడు మూడో రోజు వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ వారు అత్యంత వైభవపేతంగా నిర్వహించుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అర్చకులు జానపాటి పరమేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు చివరి రోజైనా ఉదయాన్నే గణపతి పూజ ఉత్సవమూర్తులకు విశేష అభిషేకములు శ్రీ శనిదేవుని మూలవిరాట్ కు విశేష అభిషేకాలు ఒక వెయ్యి ఎనిమిది నామాలతో సహస్రనామార్చన పూజ శ్రీ జేష్ట లక్ష్మి శ్రీ శనీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గణపతి హోమం సుదర్శన హోమం నవగ్రహ హోమం శనిదేవునికి 190 సార్లు హోమ పూర్ణాహుతి నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కూరాకుల రాము, రేవెళ్ల శ్రీనివాసరావు, పేరూరు సాయికుమార్, అట్లూరి ప్రసాద్, అట్లూరి మల్లికార్జున, చలమల రఘురాం, పేరూరి కాశీనాథ్, పగడాల అశోక రెడ్డి, గాజుల వరప్రసాద్, పొట్లూరి శ్రీకాంత్,వెన్న వెంకట లక్ష్మయ్య, భక్తులు పాల్గొన్నారు.



## ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు తోడుగా నిలుస్తా

### ఎమ్మెల్యే అరవిందబాబు



నరసరావుపేట మేజర్‌న్యూస్: ఎన్నో కష్ట నష్టాల కోర్చి పోరాడి అధికారంలోకి వచ్చాం.ఇక పై నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టిద్దామని నరసరావుపేట ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన నేపథ్యంలో ప్రజలు, అధికారులు ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపారు.ఐదేళ్లు అభివృది లేక అధ్వాన్నంగా తయారైన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలని కోరారు. రైతులు, రైతు కూలీలు, ఇతర కార్మికులు పడుతున్న అవస్థల నుండి నియోజకవర్గ ప్రజలకు విముక్తి కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు తోడుగా నిలుస్తానని ఎమ్మెల్యే డా॥చదలవాడ హామీ ఇచ్చారు.

## దివ్యాంగుల అభివృద్ధిలో సంస్థ సహకారం అభినందనీయం

### రాష్ట్రస్థాయి విజువల్లి ఛాలెంజ్డ్ చెస్ ఛాంపియన్షిప్ బహుమతి ప్రధానోత్సవంలో పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో చెస్ అసోసియేషన్ ఫర్ విజువల్లి ఛాలెంజ్డ్ ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ ఫర్ ది బ్లైండ్ వారి ఆధ్వర్యంలో గుంటూరు సమర్ధన దివ్యాంగుల సమస్త వారి సహకారంతో గుంటూరు హిందూ ఫార్మసీ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆదివారం జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, రామసేతు పెయింట్స్ అండ్ హార్డ్ వేర్ అధినేత పి సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెక్రెటరీ సిహెచ్ కుమార్ రాజా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఎంపిక పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుండి 21 మంది క్రీడాకారులను తెలంగాణ నుండి పది మంది క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో ఆగస్టులో జరగనున్న సౌత్ జోన్ టోర్నమెంటుకు పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ముఖ్యంగా టోర్నమెంట్ జరగటానికి సహకారాన్ని అందించిన హిందూ ఫార్మసీ కాలేజ్ మరియు సమర్ధనా దివ్యాంగుల సంస్థ డాక్టర్ పరమహంసకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా దివ్యాంగులకు సంబంధించి అన్ని రకాలుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రత్యేకంగా ట్రస్ట్ ను ఏర్పాటు చేసి దివ్యాంగుల ఆ పక్షాన నిలబడిన సమర్ధన దివ్యాంగుల సంస్థ సహకారం మరువలేనిదని అన్నారు. ముఖ్య అతిథి గల్లా మాధవి మాట్లాడుతూ జీవితంలో అన్ని సక్రమంగా ఉండి క్రమశిక్షణ లేకుండా జీవించే వారి కన్నా దేవుడు తమ జీవితంలో కొంత లోపాన్ని పెట్టినా కూడా క్రమశిక్షణతో పాటు తాము పూర్తిస్థాయి విజయాన్ని సాధించాలని విశ్వాసంతో చెస్ ఆడుతున్న వారిని చూడటం చాలా ఆశ్చర్యం కలిగించిందని ముఖ్యంగా ఇటువంటి వారు జీవితంలో అత్యంత తెలివి కలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. అదేవిధంగా సమర్ధన దివ్యాంగుల సంస్థ ద్వారా దివ్యాంగులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి యొక్క ఎదుగుదలకు తోడ్పాటు అందించడమే కాకుండా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పన కూడా కృషి చేస్తున్న సమర్ధన దివ్యాంగుల సంస్థ సేవలను గల్లా మాధవి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సమర్ధన దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ పరమహంస, రామసేతు పెయింట్స్ అధినేత పి సుధాకర్, చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.వెంకట్‌రెడ్డి, ట్రెజరర్ ఎం.ప్రసన్నకుమార్, ఆర్బిటర్‌గా గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.





## రామోజీరావుకు అశ్రునివాళి

వట్టిచెరుకూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం వట్టిచెరుకూరు గ్రామంలో ప్రెస్‌క్లబ్ ఆఫ్ వట్టిచెరుకూరు ఆధ్వర్యంలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి భీమినేని వెంకటలక్ష్మి మాట్లాడుతూ పత్రికా రంగం, సినీ, వ్యాపార రంగాల్లో లక్షలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి మార్గదర్శకుడయ్యారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. రాష్ట్రం, దేశంలో తనదైన ముద్రను వేసుకున్న రామోజీరావు మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటని సీనియర్ జర్నలిస్ట్ బుచ్చయ్య చౌదరి అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ బాబురావు మాట్లాడుతూ ఆయన మరణం తెలుగుజాతి, మీడియా రంగానికి తీరనిలోటని చెప్పారు. రంగం ఏదైనా విలువలు, నాణ్యతకు పెద్దపీట వేశారని, సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన ఎన్నో అద్భుత విజయాలు సాధించారని కొనియాడారు. అక్షరయోధుడు రామోజీరావు ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రత్తి జైపాల్, కొల్లా వెంకటేశ్వరరావు, నాగిశెట్టి సోమశంకర్, ఎంపీటీసీ భీమినేని కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ ఎడ్లపల్లి సత్యనారాయణ, పాలకేంద్రం ప్రెసిడెంట్ ముప్పా అంకమ్మ,గ్రామ పెద్దలు మలినేని శివన్నారాయణ బద్దులూరి కామేశ్వరరావు జరమాల అరుణ్ రావు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజీనామా



ఈపూరు మేజర్ న్యూస్: మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు చుండూరు వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ గోరపరాజయం పొందడంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.వ్యక్తిగత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లిన యాడ్ చైర్మన్ చుండూరి వాట్సాప్ మెసేజ్ ద్వారా యాడ్ కార్యదర్శి కి సందేశం పంపినట్లు తెలియజేశారు.